**బ్రస్సెల్స్‌లో నిర్వహించబడిన 11వ ఇండియా - EU విదేశాంగ విధానం మరియు భద్రతా సంప్రదింపులు మరియు 6వ ఇండియా-EU వ్యూహాత్మక భాగస్వామ్య సమీక్ష సమావేశం పై ఉమ్మడి పత్రికా ప్రకటన**

నవంబర్ 25, 2025

నవంబర్ 18 మరియు 19 తేదీలలో యూరోపియన్ యూనియన్ మరియు భారతదేశం బ్రసెల్స్‌లో 11వ ఇండియా-EU విదేశాంగ విధానం మరియు భద్రతా సంప్రదింపులు మరియు 6వ వ్యూహాత్మక భాగస్వామ్య సమీక్ష సమావేశాన్ని నిర్వహించాయి.

2. ఈ సమావేశాలు ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా సమీక్షించాయి మరియు ఈ సంవత్సరం ముగుస్తున్న 'ఇండియా-EU వ్యూహాత్మక భాగస్వామ్యం: 2025 కి ఒక రోడ్‌మ్యాప్' అమలును సమీక్షించాయి. ఫిబ్రవరిలో కాలేజ్ ఆఫ్ కమీషనర్స్ యొక్క ప్రతిష్టాత్మక భారతదేశ పర్యటన, జూన్‌లో బ్రసెల్స్ HRVP కల్లాస్ మరియు విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన మొదటి EU-ఇండియా వ్యూహాత్మక సమావేశం, మరియు సెప్టెంబర్‌లో EU ద్వారా భారతదేశంపై వ్యూహాత్మక అజెండాపై జాయింట్ కమ్యూనికేషన్ ఆమోదం సహా EU-ఇండియా సంబంధాలలో సానుకూల పరిణామాలను రెండు పక్షాలు ఆహ్వానించాయి.

3. ఆర్థిక భద్రత, స్థిరమైన సరఫరా గొలుసులు, వాణిజ్యం మరియు పెట్టుబడి, గ్లోబల్ గేట్‌వే, ఇండియా-EU కనెక్టివిటీ భాగస్వామ్యం మరియు ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరోప్ ఎకనామిక్ కారిడార్ (IMEC), మరియు ఆవిష్కరణ, శాస్త్ర సాంకేతిక రంగాలలో సహకారం, మరియు విద్య, పరిశోధనలో ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరిచే అవకాశాలు సహా అనేక అంశాల గురించి చర్చలు జరిగాయి.

4. ఈ సంవత్సరం చివరి నాటికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలను ముగించడానికి మరియు పెట్టుబడి రక్షణ ఒప్పందం మరియు భౌగోళిక సూచనలపై ఒప్పందంపై చర్చలను వేగవంతం చేయాలి అనే లక్ష్యాన్ని ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి. సరఫరా గొలుసును వివిధీకరించడం సహా బహుముఖ స్థాయిలో సహకారం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆర్థిక అంశాలపై చర్చలు కొనసాగించడం గురించి ప్రధానంగా పేర్కొన్నారు. ఇండియా-EU ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ (TTC) లో పురోగతిని కూడా ఇరు పక్షాలు గమనించాయి మరియు 2026 లో బ్రసెల్స్‌లో తదుపరి TTC మంత్రిత్వ స్థాయి సమావేశం పట్ల ఉత్సాహం వ్యక్తం చేశాయి.

5. బహువిధ వ్యవస్థలో మెరుగైన సహకారం మరియు విపత్తును ఎదుర్కొనే మౌలిక సదుపాయాల కోసం కూటమి ద్వారా మానవతా మరియు విపత్తు నిర్వహణ అంశాలపై సహకారంతో సహా ప్రపంచ అంశాలపై వారి భాగస్వామ్యం కోసం EU మరియు భారతదేశం దృక్పథాలపై కూడా చర్చ జరిగింది. వారు 2026 లో భారతదేశం చేపట్టబోయే బ్రిక్స్ అధ్యక్ష పదవి గురించి చర్చించారు మరియు ఇరువురు ఒకేలాంటి దృక్పథం కలిగిన అంతర్జాతీయ అంశాలను గుర్తించారు మరియు మరింత పరిశీలన జరపాలి అని అంగీకరించారు. ఇరు పక్షాలు సరిహద్దు ఆవల తీవ్రవాదం సహా ఉగ్రవాదాన్ని మరియు హింసాత్మక అతివాదాన్ని అన్ని రూపాలు మరియు వ్యక్తీకరణలలో స్పష్టంగా ఖండించారు. వారు ఇండియా-EU మానవ హక్కుల సమావేశం యొక్క తదుపరి ఎడిషన్ పట్ల ఆసక్తిని వ్యక్తం చేశారు.

6. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ భద్రత పై సహకారాన్ని మెరుగుపరిచేందుకు ఉమ్మడి నిబద్ధతను ఈ సంప్రదింపులు ప్రముఖంగా పేర్కొన్నాయి, మరియు స్వేచ్ఛాయుత, స్వతంత్ర, సమ్మిళిత, శాంతియుత మరియు శ్రేయస్కరమైన ఇండో-పసిఫిక్ కోసం తమ ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించింది. నియమాలు ఆధారిత అంతర్జాతీయ విధానము, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత పట్ల గౌరవం మరియు వివాదాల శాంతియుత పరిష్కారం గురించి ఈ చర్చలు ప్రధానంగా పేర్కొన్నాయి. అంతర్జాతీయ చట్టాలు మరియు UN చార్టర్ యొక్క సూత్రాలను అనుసరించి ఉక్రెయిన్‌లో సమగ్రమైన, న్యాయమైన మరియు చిరకాల శాంతి యొక్క ఆవశ్యకతను ఇరు పక్షాలు ప్రముఖంగా పేర్కొన్నాయి. గాజా శాంతి ప్రణాళికకు తమ మద్దతును ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి మరియు శాంతి మరియు స్థిరత్వం యొక్క త్వరిత పునరుద్ధరణ ఆవశ్యకత గురించి పేర్కొన్నారు.

7. ఉమ్మడి భద్రతా సవాళ్లను కూడా ఈ సంప్రదింపులు విస్తృతంగా చర్చించాయి మరియు సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధకత, సైబర్ అంశాలు, అంతరిక్షం, రక్షణ పరిశ్రమ, నిరాయుధీకరణ మరియు అణ్వాయుధాల వ్యాప్తి నిరోధం సహా EU-ఇండియా భద్రత మరియు రక్షణ చర్చలు మరియు సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి మరియు పరిధిని మరింత విస్తరించడానికి తమ ఉమ్మడి ఆసక్తిని ఈ సంప్రదింపులు పునరుద్ఘాటించాయి. ఈ రంగాలలో జరిగిన పురోగతిని ఇరుపక్షాలు ప్రముఖంగా పేర్కొన్నాయి మరియు శాంతి, భద్రత మరియు రక్షణ అంశాలలో మరింత లోతైన సంభాషణ మరియు సహకారం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి. భద్రత మరియు రక్షణ భాగస్వామ్యం మరియు సమాచార భద్రత యొక్క ఒప్పందంను సకాలంలో మరియు విజయవంతంగా ముగించే లక్ష్యంతో నిర్మాణాత్మక చర్చల కోసం EU మరియు భారతదేశం ఎదురుచూస్తున్నాయి.

8. సరికొత్త ఉమ్మడి EU-ఇండియా సమగ్ర వ్యూహాత్మక ఎజెండా అభివృద్ధి కోసం భాగస్వామ్యం యొక్క తదుపరి దశ సన్నద్ధతపై కూడా ఈ చర్చ దృష్టి సారించింది మరియు వచ్చే సంవత్సరం న్యూ ఢిల్లీలో నిర్వహించబడే ఇండియా-EU శిఖరాగ్ర సమావేశంలో ఆమోదించేందుకు ఆశాభావం వ్యక్తం చేశారు.

9. విదేశాంగ విధానం మరియు భద్రతా సంప్రదింపులకు డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఆఫ్ పొలిటికల్ అఫైర్స్ అయిన ఓలోఫ్ స్క్యూగ్ మరియు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (పశ్చిమ) శ్రీ సిబీ జార్జ్ అధ్యక్షత వహించారు, ఆర్థిక మరియు అంతర్జాతీయ అంశాల కోసం యాక్టింగ్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ అయిన ఒలివియర్ బెయిలీ మరియు సెక్రటరీ (పశ్చిమ) అధ్యక్షత వహించారు.

10. నవంబర్ 20 మరియు 21 తేదీలలో EU ఇండో-పసిఫిక్ మినిస్టీరియల్ ఫోరమ్‌లో కూడా సెక్రటరీ (పశ్చిమ) పాల్గొన్నారు మరియు కీలకమైన సముద్ర మౌలిక సదుపాయాలపై ఉన్నత స్థాయి కార్యక్రమంలో ఒక కీలక ప్రసంగాన్ని అందించారు మరియు ఉమ్మడి సమృద్ధి, ఆర్థిక భద్రత మరియు డిజిటల్ కనెక్టివిటీ పై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**బ్రసెల్స్**
**నవంబర్ 25, 2025**